

9న విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నా

ప్రజాశక్తి-నెల్లూరుఎన్‌సిసిఒఈఈఈ పిలుపులో భాగంగా ఈ నెల 9వ తేదీన నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నగరంలోని విద్యుత్ భవన్ ఎదుట మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఈ మహాధర్నా, స్వాత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు మాట్లాడుతూ నేడు దేశంలో విద్యుత్తు ప్రైవేటీకరించడాన్నికార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండమూరి హజరతయ్య ,జాకీర్ హుస్సేన్ జిల్లా ముఖ్య నాయకులు పెంచల ప్రసాద్ , గిరి,హరి నారాయణ ,నాగయ్య ,లక్ష్మీపతి ,సురేంద్ర, దయాకర్ ,శంకర్ ,కొండయ్య , మజహర్, రామయ్య, విజయరామిరెడ్డి ,ఓంకార్ ,మస్తానయ్య ,సునీల్, ప్రసన్న ,కాజా రసూల్ పాల్గొన్నారు.

జన సందోహంతో స్వర్ణాల చెరువు..

◆ భారీగా తరలొచ్చిన యాత్రికులు
◆ బాబుకోసం ఆరోగ్య రొట్టే పట్టుకున్న లోకేష్
◆ దర్గాను మరింత అభివృద్ధి చేస్తాం

స్వర్ణాల చెరువు జనసందోహంతో నిండిపోయింది. సోమవారం గంథం కావడంతో పెద్ద ఎత్తున యాత్రికులు తరలొచ్చారు. తమ కోర్కెలు తీర్చే రొట్టెను పట్టుకున్నారు. చదువు, ఆరోగ్యం, గృహనిర్మాణం, విదేశీ విద్య, రొట్టెలకు భారీగా డిమాండ్ పెరిగింది. .హిందూ, ముస్లిం, క్రిస్టియన్.. మత భేదాలు పక్కన పెట్టి అందరూ అప్యాయంగా కనిపించారు. విదేశాలతోపాటు, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఏపి, తెలంగాణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యాత్రికులు తరలొచ్చారు. దర్గా కమిటీ ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. రొట్టెల పండుగలో మంత్రి నారా లోకేష్ నారాయణ, ఫరూక్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబనాయుడు ఆరోగ్యంగా ఉండాలని, రొట్టెను లోకేష్ పట్టుకున్నారు... యాత్రికుల సంఖ్య భారీగా పెరగడంతో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

స్వర్ణాల చెరువుల్లో యాత్రికులు సందడి చేశారు. దేశ విదేశాల నుంచి భారీగా తరలొచ్చిన యాత్రికులతో బారా షాహీద్ దర్గా కిక్కిరిసిపోయింది. చదువు, ఉద్యోగం, ఆర్యోగం, గృహం, విదేశీయానం, ఇలా అనేక రకాల రొట్టెలను వదిలారు. దుబాయ్, అఫ్ఘనిస్తాన్ తోపాటు కర్ణాటక, తమిళనాడు, ఎపి, తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున యాత్రికులు తరలొచ్చారు. తమ కోర్కెలు తీరుతాయనే నమ్మకంతో పెద్ద ఎత్తున

ప్రార్థన చేస్తున్న మంత్రి నారా లోకేష్

తరలివస్తున్నారు. స్వర్ణాల చెరువులో స్నానం చేసి తమకు అవసరమైన రొట్టెలు పట్టుకున్నారు. దర్గా కమిటీ భోజన వసతి కల్పించారు. గంథం కావడంతో పెద్ద సంఖ్యలో యాత్రికులు హాజరయ్యారు. మంత్రి నారా లోకేష్ సాయంత్రం దర్గాకు వచ్చారు. యాత్రికులను పలకరిస్తూ, దర్గా కలియతిరిగారు. అక్కడ నుంచి బారా షాహీద్ దర్గాకు వెళ్లిన ఆయనకు దర్గా పెద్దలు సాంప్రదాయ పద్ధతిలో వస్త్రాలు ఇచ్చారు. అక్కడే ఉన్న దర్గాను సందర్శించి ప్రేత్యక ప్రార్థనలు చేశారు. అక్కడ నుంచి స్వర్ణాల చెరువు వెళ్లి అక్కడ రొట్టెలు పట్టుకున్నారు. తన తండ్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతోందని , అయన ఆరోగ్యం కోసం రొట్టెపట్టుకున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినా రొట్టెల పండుగ నిర్వాహణకు నిధులు ఖర్చు చేస్తున్నామని మీడియాకు వివరించారు. మంత్రి వెంట మంత్రులు ఫరూక్, పి. నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ వి. పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు అనుమతులను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరుసిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు పెట్రోల్ బంకు అనుమతులను రద్దు చేయాలని, సబ్ కలెక్టర్‌లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్‌ఐ గౌస్ మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో పది ప్రభుత్వ కార్యాలున్నాయని తెలిపారు. ప్రజలు అనేకమంది రోజువారి ఈ కార్యాలయానికి వస్తా ఉంటారన్నారు. ఐసిడిఎస్ ఆఫీసులకు పట్టణం రెండు మండలాలకు సంబంధించి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సుమారు 500 మంది మహిళలు వస్తువు పోతూ ఉంటారన్నారు. ఇలాంటి చోట పెట్రోల్ బంకు ఏర్పాటు చేయటం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. అందుకని



వెంటనే అక్కడ పెట్రోల్ బంకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ ఎస్.కె మున్వర్ సుల్తానా, ఎం. పద్మ.టి వెంకట్రావు పాల్గొన్నారు.

ఆధునిక పాఠశాలలు తయారు చేస్తాం

◆ విద్యలో ఎంతో మార్పు తెచ్చాం
◆ విద్యార్థులకు సన్నబియ్యం ఇస్తున్నాం
మంత్రి నారా లోకేష్
◆ విఆర్‌సి పాఠశాల ప్రారంభం

స్కూల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

" నారాయణ మాస్టార్‌తో మేమూ పోటీ పడతాం...నెల్లూరు నగరంలో అంతర్జాతీయ పాఠశాలను పున:నిర్మించారు. నెల్లూరు నగరం తోపాటు, రాష్ట్రంలో పాఠశాలను ఇలానే తీర్చిదిద్దుదాం" అని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరు నగరంలో విఆర్, మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను ఆయన లాంఛనీయంగా ప్రారంభించారు. మంత్రి పి.నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాఠశాల మొత్తం కలియతిరిగారు. అక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆప్యాయంగా పలకరించి, ఫొటోలు ఇచ్చారు. డిజిటల్ తరగతి గదులు, వసతులు, పాఠశాల గ్రౌండ్ చూసి ఆశ్చర్యపోయారు. విఆర్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి నారా లోకేష్ ముందుగా.. పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్‌ను అభ్యర్థించిన ఇద్దరు చిన్నారులు సిహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లకు తన చేతుల మీదుగా అడ్మిషన్ ఫారాలు ఎఎ వెంకటరమణకు అందజేశారు. అనంతరం విఆర్‌సి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఎంతోమంది ప్రముఖులు చదువుకున్న విఆర్ హైస్కూల్ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై మూతపడిందని, నారాయణ మాస్టార్ మంచిగా తయారుచేశారన్నారు. తాను మంగళగిరిలో ఇంతలా కృషిచేసి పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తానన్నారు. 1875లో నగరం నడిబొడ్డున 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన పాఠశాలలో స్థానికులతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చి ఎంతోమంది విద్యార్థులు చదువుకున్నారన్నారు. రూ.15 కోట్ల వ్యయంతో పాఠశాలను ఆధునికీకరించారన్నారు. పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం అన్నారు. నెల్లూరు విఆర్ హైస్కూల్ దేశంలోనే నంబర్ వన్ మోడల్ స్కూల్ గా అవతరిస్తుందన్నారు. ఈ పాఠశాలను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి మంత్రి నారాయణ రూపకల్పన చేశారన్నారు. కీర్తిశేషులు బెజవాడ గోపాల్ రెడ్డి, ఎన్.జనార్దన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వంటి వారు ఈ పాఠశాల పూర్వవిద్యార్థులే. విఆర్ స్కూలు సౌకర్యాలు చూసి నాకు ఆనందం కలుగుతోందన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 నియోజకవర్గాల్లో లీప్ మోడల్ స్కూళ్లను అభివృద్ధిచేస్తాం.అన్నారు.

సంక్షేమంతో పాటు సమాజంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 విధానాన్ని తీసుకువచ్చారని, . ఈ కార్యక్రమం ద్వారా విఆర్ స్కూల్‌లోని అనేకమంది పేద విద్యార్థుల కుటుంబాలను దాతలు దత్తత తీసుకున్నారుని, నారాయణ కుమార్తె శరణి స్వయంగా 20 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. తనకు సవాళ్లు అంటే ఇష్టం అని . ఎవరూ కోరుకొని విద్యాశాఖను సవాలుగానే స్వీకరించి. గత 37 సంవత్సరాలుగా గెలవని మంగళగిరిని ఎంచుకుని మొదటి ప్రయత్నంలో ఓడిపోయా, ఆ తర్వాత పట్టుదలతో పనిచేసి గతేడాది ఎన్నికల్లో రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలుపొందానన్నారు. . విద్యాశాఖను ప్రక్షాళన చేయడమే తన తదుపరి లక్ష్యం అని అన్నారు. . కెజి టు పిజి పాఠ్యాంశాల్లో మార్పులు తెచ్చామన్నారు. . చిన్నారుల సమగ్ర విద్యాభ్యాసం కోసం లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మోడల్ ను ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షలమంది విద్యార్థుల తల్లుల అకౌంట్లకు రూ.10 వేల కోట్లు జమచేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్‌సిని ప్రకటించి, ఇటీవలే విజయవంతంగా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించాం, త్వరలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టబోతున్నాం. అన్నారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా అత్యంత పారదర్శకంగా 67,732 మంది ఉపాధ్యాయుల బదిలీ చేశామని, 4,477 మందికి ఉద్యోగోన్నతులు కల్పించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తూ విద్యాప్రమాణాల మెరుగుదలకు తల్లిదండ్రుల సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నాం అన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి,, పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కలెక్టర్ ఒ. ఆనంద్, ఎంఎల్‌ఎల సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జనసేన నాయకుల అజయ్‌కుమార్, నూనె మల్లికార్జునయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సర్పంచుకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరుస్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా సర్పంచులందరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు, ఉలవపాడు, గుడ్లూరు, వివి పాలెం, లింగసముద్రం, పొన్నలూరు మండలాల మహిళా సర్పంచులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. కందుకూరు ఎంపిడిఒ పి .రత్నజ్యోతి, పొన్నలూరు ఎంపిడిఒ పి .సుజాత, డిప్యూటీ ఎంపిడిఒ పి ఓబులేసు, టి.అశోక్, భార్గవిలు పాల్గొన్నారు.

పనిచేసే వారికే పదవులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన ఎలా ఉంది... రానున్న రోజుల్లో ఏం చేస్తే ప్రజల్లో మంచిమార్కులు వస్తాయి...కార్యకర్తల కష్ట , సుఖాలు ఏమిటో తెలుసుకోడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నెల్లూరు నగర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు అవకాశం ఇచ్చారు. సోమవారం అనిల్ గార్డెన్స్‌లో వారికోసం ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేశారు. 70 మంది ఉత్తమ కార్యకర్తలను ఎంపిక చేసి, ఒకచోట హాజరు పరిచారు. మరో వెయ్యి మంది కార్యకర్తలను మరోచోట హాజరు పరిచారు. తొలుత ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్, నారాయణ, వేమిరెడ్డి పాల్గొన్నారు. లోకేష్ మాట్లాడుతూ " పార్టీలో పనిచేసే వారికి, కష్టపడేవారికే పదవులు ఇస్తామన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదన్నారు. కేడర్‌ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నాం." అని ఆయన అన్నారు. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేమన్నారు. నాలుగునెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని చెప్పారు. " పొరపాటు మళ్లీ జరగనీయొద్దన్నారు. తప్పులు జరిగితే సరిదిద్దుకుంటాం. చంద్రబాబు కూడా చెబితే వింటారు, కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం పార్టీ. సొంత కార్యకర్తలను కారుకింద తొక్కేసిన నేత రాష్ట్రంలో ఉన్నారు." అన్నారు. 'కార్యక్రమంలో మంత్రి పి.నారాయణ, ఎండి ఫరూక్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌సిలు బీద రవిచంద్ర, రామ్‌గోపాల్‌రెడ్డి, టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు ప్రదానం చేశారు.

బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

దేశవ్యాప్త సమ్మెకు సహకరించండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు ఈనెల 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెకు సహకరించాలని సిపిఎం ప్రతినిధులు సూచించారు. దేశ వ్యాప్త సమ్మెను పురస్కరించుకొని సోమవారం మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మయ్య మా ట్లాడుతూ మండలంలోని అన్ని రొయ్యల ఫ్యాక్టరీలలో సమ్మె నోటీసులు ఇచ్చామన్నారు. స్వచ్ఛందం గా ఫ్యాక్టరీలు దేశ వ్యాప్త సమ్మెను పాటించాలని సూచించారు.కార్య క్రమంలో మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య, కందిపాటి రమణమ్మ, అజ్మా, చింతా రామసుబ్బయ్య, చింతా శ్రవంత్ కుమార్, జడ్డా లెనిన్, నక్కల శీనయ్య, మన్నెం శీనయ్య, ఆములూరు వెంకటరమణయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు

జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, ఏసీ కూరగాయల మార్కెట్ కోనేరు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఏసీ కూరగాయల మార్కెట్ కోనేరు మార్కెట్ సిఐటియు ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని ఏసీ మార్కెట్ నుండి నెహ్రూ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోనేరు మార్కెట్ అధ్యక్ష కార్యదర్శులు మోహన్, సురేష్ కార్మికులు పాల్గొన్నారు

బారాషాహీద్ దర్గాలో విస్తృత పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ రెండవ రోజైన సోమవారం నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రాంగణంలోని పరిసరాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించారు. దర్గా ప్రాంగణంలోని అన్నదాన శిబిరాల వద్ద శుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాడి పడేసిన ప్లేట్లు, గ్లాసులను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

కారు ధ్వంసమైన దృశ్యం

.నల్లపరెడ్డి ఇంటిపై అల్లరిమూకలు దాడి

- ఇల్లు, కారు ధ్వంసం
- ఒక్కసారిగా వెయ్యిమంది దాడి
- ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి అనుచిత వ్యాఖ్యలే కారణం..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోవూరు మాజీ ఎంఎల్‌ఎ, సీనియర్ రాజకీయ నాయకులు, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై టిడిపి అల్లరిమూకలు దాడి చేశాయి. సోమవారం రాత్రి సుమారు 1000 మంది ఈ దాడిలో పాల్గొన్నట్లు సమాచారం. కర్రలు, కత్తులు, గొడ్డళ్లతో నగరంలోని సుజాతమ్మ కాలనీలోనున్న ఇంటిపై దాడి చేశారు. సోమవారం సాయంత్రం కోవూరులో జరిగిన వైసిపి కార్యకర్త సమావేశంలో ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనికి ప్రతిగా దాడి జరిగినట్లు తెలిసింది.

కోవూరు మాజీ ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రస్తుత ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దగ్గరి బంధువులు. 2024లో జరిగిన ఎన్నికల్లో రాజకీయంగా పోటీపడ్డారు. వైసిపి అభ్యర్థిగా ప్రసన్నకుమార్‌రెడ్డి, టిడిపి అభ్యర్థిగా ప్రశాంతిరెడ్డి పోటీ పడ్డారు. కొంతకాలంగా వీరిమధ్య రాజకీయ వైరం జరుగుతుంది. సోమవారం సాయంత్రం కోవూరు పట్టణంలోని రుక్మిణీ కళ్యాణమండపంలో వైసిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రశాంతిరెడ్డి గురించి వ్యక్తిగత దూషణలు చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని చంపడానికే ప్రశాంతిరెడ్డి పెళ్లి చేసుకుందని విమర్శించి ఆమె వ్యక్తిగత జీవితాన్ని కించపరిచారు. ఈ సమావేశం ముగిసిన తరువాత సోమవారం సుమారు వెయ్యి మంది అల్లరిమూకలు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేశారు. అల్లరిమూక ఒక్కసారిగి ఇంట్లోకి చొరబడి ప్రసన్నకుమార్‌రెడ్డి కారును బోల్తా కొట్టించారు. ఇంట్లోని విలువైన కంప్యూటర్లు, ఫర్నిచర్ ధ్వంసం చేశారు. ఈ సమయంలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లో లేరు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు రావడంతో అక్కడినుంచి అల్లరిమూక పరారైంది. విషయం తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ సంజీవయ్యలు ప్రసన్నకుమార్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సంఘటనకుకు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి అనుచరులే కారణమని విమర్శించారు. ఈ ఘటనతో ఒక్కసారిగా కోవూరు నియోజకవర్గంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందనే భయాందోళనలో ఇరుపార్టీల నాయకులు ఉన్నారు.

'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి-కందుకూరు మండలం , పందలపాడు గ్రామంలోని జాషువా కాలనీలో సోమవారం "సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా మోషే మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో రాష్ట్ర అభివృద్ధి జరగలేదని , ప్రజలకు సంక్షేమ పథకాలు పంపిణీ చేసిన దాఖలాలు ఎక్కడ కనిపించలేదని ఆరోపించారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు , ఎన్టీఆర్ భరోసా, తదితర కార్యక్రమాలు పూర్తిస్థాయిలో విజయం సాధించారన్నారు. కార్యక్రమంలో కంజుల రామచంద్రారెడ్డి, కూనం సుబ్బారెడ్డి, కంజుల రంగారెడ్డి, వర్ల జోసఫ్ కిషోర్, గోచిపాతల లింగయ్య, కన్నెదారి మాల్యాద్రి, కందుకూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రొట్టెల పండుగ వద్ద భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి నెల్లూరు సంక్షేమం:నెల్లూరు బారాషహిత్ దర్గా రొట్టెల పండగ సందర్భంగా రైల్వే ప్రయాణికులకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ఆర్.పి.ఎఫ్ ఎస్.ఐ పి.రమేష్ గౌడ్ తెలిపారు. భక్త ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఉన్న 20 మంది సిబ్బందితోపాటు బయటి స్టేషన్ల నుండి మరో 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. రైల్వే స్టేషన్లో, రైల్వే గేట్లు వద్ద సీసీ కెమెరా అధికంగా అమర్చాం అన్నారు. రైల్వే గేట్ వద్ద గేట్ మెన్ తో పాటు పోలీస్ కానిస్టేబుల్‌ను నియమించమన్నారు. (

'ఆనం'కు కోపమొచ్చింది..!

◆ నారాయణకు, రామనారాయణరెడ్డి చురకలు
◆ లోకేష్ ఎదుటే ఆగ్రహం
◆ మంత్రుల మధ్య లడాయితో జనం అవాక్కు
◆ విఆర్‌సి ప్రారంభానికి దూరం

ఎప్పుడు మౌనంగా కనిపించే మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కోపమొచ్చింది...టిడిపి ప్రధాన కార్యదర్శ, మంత్రి నారా లోకేష్ ఎదుటే తన ఆగ్రహం వెళ్లగక్కారు... 45 సంవత్సరాలుగా ఆనం కుటుంబం ప్రాతినిత్యం వహిస్తున్న విఆర్ విద్యా సంస్థలను గత ప్రభుత్వం వారి నుంచి దూరం చేసింది. కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఏమాత్రమూ ప్రాధాన్యత లేకుండా... విఆర్‌సిలో నారాయణ కుటుంబం పెత్తనం చేయడం...ఏకంగా విఆర్ స్కూల్ పేరు మార్పు చేయడంతో ఆయన ఆగ్రహం కట్టలు తెంచుకుంది. బహిరంగ సభ అని కూడా చూడకుండా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడారు. ఎప్పుడు మౌనంగా...హుందాగా కనిపించే ఆనం రామనారాయణరెడ్డి ఒక్కసారిగా అలా మాట్లాడంతో సభకు హాజరైన జనం విస్తుపోయారు. లోకేష్ మౌనంగా ఉండిపోయారు.. ఆ సంఘటనతో మంత్రులు నారాయణ, రామనారాయణరెడ్డి మధ్య లడాయి గురించే చర్చించుకున్నారు....

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వంలోని మంత్రుల మధ్య విబేధాలు ఉన్నాయని బయటపడింది..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎవరికి వారే..యమునా తీరే అన్నట్లు నాయకులు వ్యవహరిస్తున్నారు.. ఏ విషయంలోనూ మంత్రులు, ఎంఎల్‌ఎల మధ్య సఖ్యత కనిపించడం లేదు. దీనిని అధిష్టానం చక్కబెట్టే ప్రయత్నం చేయ లేదు. నాయకులు, కార్యకర్తల్లో అసంతృప్తి తారా స్థాయిలో ఉంది. ఎవరూ నోరు మెదపడం లేదు. నేడు మంత్రులు మధ్య ఉన్న గ్యాప్‌ను తెలిపే సంఘటన జరిగింది.

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

సోమవారం ఉదయం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధునికీకరించిన విఆర్ పాఠశాలను ప్రారంభించారు. 150 సంవత్సరాల క్రితం వెంకటగిరి రాజా (విఆర్) పాఠశాల ప్రారంభమైంది. అప్పట్లో రాజా విఆర్ స్కూల్ నిర్మాణానికి రూ.50 వేలు ప్రకటించినట్లు, ఆ మొత్తం కూడా ఇవ్వలేదని సమాచారం. 45 సంవత్సరాల నుంచి ఆనం కుటుంబం విఆర్ కాలేజీ మేనేజిమెంట్ బాధ్యతలు చూస్తున్నారు. విఆర్ కళాశాల, లా, ఐఎఎస్, ఐపిఎస్‌తోపాటు బాగా అభివృద్ధి చెందింది. ఎంతో మంది విద్యార్థులకు తీర్చిదింది. అటు తరువాత విఆర్ నిర్లక్ష్యానికి గురైంది. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆనం కుటుంబంలో చేతిలో ఉన్న కాలేజీ మేనేజిమెంట్‌ను రద్దు చేశారు. ప్రస్తుతం విఆర్ పాఠశాల, కళాశాల శిథిలావస్థకు చేరుకుంది. మంత్రి పి.నారాయణ ఇక్కడే చదువుకోవడంతో విఆర్ స్కూల్‌ను పున:నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సిఎస్‌ఆర్ ఫండ్ ద్వార ఎన్‌సిసి కంపెనీ రూ.15 కోట్లతో, నారాయణ సంస్థ కొంత ఖర్చుచేసి దీనిని అభివృద్ధి చేశారు. దానినే సోమవారం ప్రారంభించారు... పాఠశాల ప్రారంభానికి ఆనం రామనారాయణరెడ్డి హాజరుకాలేదు. కేవలం సభ వద్ద కూర్చోండి పోయారు. అవకాశం రావడంతో మాట్లాడారు.

'ఆనం'కు కోపమెందుకొచ్చింది..?

విఆర్ పాఠశాల నిర్వహణలో గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, ఇప్పుడు కొందరు వ్యక్తగతంగా చూస్తున్నారని, ఆయనకు కోపమొచ్చింది. " తమ చేతిలో 45 సంవత్సరాల నుంచి విఆర్ విద్యాసంస్థలున్నాయని, అధికారం ఉందని, ఎప్పుడు విఆర్‌కాలేజ్ పేరు మార్పు చేయడానికి ప్రయత్నాలు చేయలేదు " అన్నారు. సిఎస్‌ఆర్ ఫండ్‌తో అభివృద్ధి చేశారని, మధ్యలో మున్సిపల్ కార్పొరేషన్ ఎక్కడ నుంచి వచ్చిందని, ఎంత నిధులు ఖర్చుపెడితే వారు పేరు పెట్టారని ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా లోకేష్‌తోపాటు అక్కడున్నవారు అవాకయ్యారు. గత ప్రభుత్వం తమను ఇబ్బంది పెట్టింది. ఇప్పుడు ఎవరికి వచ్చినట్లు వారు చేస్తున్నారనే భావన కలిగేలా ఆయన మాట్లాడారు. " తాము సాధారణ కుటుంబం నుంచి వచ్చి రాజకీయాలు చేస్తున్నాం... నారాయణ కార్పొరేట్ సంస్థగా ఉండి రాజకీయాల్లోకి వచ్చారు.. ఆయనకు నగరంలో కొన్ని స్కూళ్లు తీసుకొని అభివృద్ధి చేయాలి " అన్నారు. అధికారం ఉందని ఏది పడితే అది చేయకూడదని మంత్రి నారాయణకు చురకలంటించారు. విఆర్ అభివృద్ధి చేసినా పాఠశాల పేరు మార్పు చేయడాన్ని ఆయన గట్టిగా వ్యతిరేకించారు. ఈ సమయంలో నారాయణ మౌనంగా ఉండిపోయారు. అక్కడున్నవారంతా ఈ పరిణామాలతో ఒక్కసారి అవాక్కయ్యారు. ఇద్దరి మంత్రుల మధ్య ఉన్న విబేధాలకు ఇది కారణమంటూ అక్కడున్నవారంతా అవాకయ్యారు. అక్కడ నుంచి ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. అనంతరం జరిగిన ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తల మీటింగ్‌లోనూ ఆయన పాల్గొనలేదు.

గాంధీ విగ్రహ కమిటీకి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా కావలి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కందుకూరు కు చెందిన జాతిపితమహాత్మా గాంధీ విగ్రహ కమిటీ వారిని ఘనంగా సన్మానించారు. మంచి రక్త దాన ప్రోత్సాహకులుగా కందుకూరు కళాశాల విద్యార్థుల హాస్టల్ వార్డెన్ గుడిసె తిరుపతి రావు, జాతిపితమహాత్మా గాంధీ విగ్రహ కమిటీ ప్రతినిధి పబ్బిశెట్టి వరదరాజా లను ఘనంగా సన్మానించి, మెమెంటో అందచేశారు.

ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ తమ హాస్టల్ విద్యార్థులు ప్రతి రక్త దాన శిబిరం లో రక్త దానం చేయడమే కాక డోనార్స్ వాట్సాఫ్ గ్రూపుల ద్వారా అత్యవసరమైన రోగులకు దూర ప్రాంతాల కు వెళ్ళి కూడా రక్త దానం చేస్తారన్నారు.

నేడు విఎస్ఆర్ రాక

ప్రజాశక్తి-కందుకూరు

నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు కందుకూరు యుటిఎఫ్ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం జరుగుతుందని ఆ యూనియన్ నాయకులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి-కందుకూరుసు

పరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పార్టీ నాయకులు....

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభ్యర్థి సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు...కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామ వార్డులో మండల అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ బూత్ గ్రామ పార్టీ నాయకులు ప్రతి ఇంటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్, యూనిట్, బూత్ లెవెల్ ఏజెంట్లు, గ్రామ, వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు పాల్గొన్నారు..

వార్షిక వార్తలేఖ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : విశ్వోదయ విట్స్ కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి చేతులమీదుగా సోమవారం ఐ క్యూ ఎసి సంకలనం చేసిన వార్షిక వార్త లేఖను ఆవిష్కరించారు. ఇందులో గత సంవత్సరం వివిధ విభాగాలలో నిర్వహించిన కార్యక్రమాలు, లబ్ధి పొందిన విద్యార్థులు, ఆ కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలు, నిపుణుల సమాచారంతో పాటు అన్ని శాఖలలోని విద్యార్థులు దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న కళాశాలలో ప్రతిభ కనబరచి బహుమతులు సాధించిన వారి వివరాలు పొందుపరిచినట్టు సంపాదకులు గిరీష్ గాంధీ, డాక్టర్ హయాత్ భాషా తెలియజేశారు. ఈ వార్షిక న్యూస్ లెటర్ లో తమ అధ్యాపకులు ప్రచురించిన పాఠ్య పుస్తకాలు, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు, పేటెంట్స్, వారు ఎన్ బి ఏ లెవెల్లో సాధించిన ప్రత్యేక అవార్డులు కూడా పొందుపరచడం ద్వారా పూర్తి సమాచారాన్ని అందించే ప్రయత్నం చేశామని ప్రధాన సంపాదకుడు ప్రిన్సిపాల్ డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఉన్నత విద్య సంస్థలలో న్యూస్‌లెటర్ ప్రచురించడం ఒక మంచి అలవాటుగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ దొడ్ల ప్రత్యూష రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆవిష్కరించబడిన న్యూస్‌లెటర్ విట్స్ కళాశాల వెబ్సైట్లో అందుబాటులో ఉంటుందని, ఐక్యూ ఎసి వారి ఈ ప్రయత్నాన్ని అకడమిక్ డీన్ డాక్టర్ లలిత్ రెడ్డి ప్రశంసించారు. కార్యక్రమంలో వివిధ శాఖ విభాగాధిపతులు పాల్గొన్నారు.

తోట వెంకటేశ్వర్లుకు అవార్డు

ప్రజాశక్తి-కావలి : ప్రపంచ రక్తదాన దినోత్సవం-2025 సందర్భంగా కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలకుగాను ముగింపు సభలో రక్తదాన సేవలకు సంబంధించి బి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లుకు, ఎంఎల్ఏ దగుమాటి. వెంకటకృష్ణారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి "బెస్ట్ బ్లడ్ డోనేషన్ మోటివేటర్ అవార్డు" మెమెంటోను బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ యాజమాన్యం ఇవిదరకు 93 మందిని రెడ్‌క్రాస్ సొసైటీలో లైఫ్ మెంబర్లుగా చేర్పించినందుకు గాను తనను ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. బ్లడ్ క్యాంప్ నిర్వహించినందుకు మళ్ళీ ఎంఎల్ఏ దగుమాటి. వెంకటకృష్ణారెడ్డి చేతుల మీదుగా సత్కరిస్తున్నందుకు తనకు రెడ్‌క్రాస్ సొసైటీపై బాధ్యత ఉందని భావిస్తూ, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ ప్రోత్సాహక బహుమతులను ప్రథమ స్థానం సాధించిన, ఎండి ఆద్నాన్, పొనుగోటి మధుసూదన రెడ్డి, మహేష్ రెడ్డి, వారి తండ్రి మనోహర్ రెడ్డి పదివేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి, వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ సంధాని భాషా రూ. 10వేలు ప్రైజ్‌మనీ ఇచ్చారు. అలాగే స్కూల్ సెకండ్ మార్కులు సాధించిన సోమల సంజీవనికి రూ.10వేలు ఠాగూర్ స్కూల్ విశ్రాంత ఉపాధ్యాయులు వారి భార్య సత్యవతమ్మ జ్ఞాపకార్థం రూ.10వేలు అందించారు. అలాగే సయ్యద్ సంధాని భాషా సెకండ్ ప్రైజ్ మనీగా సంజీవనికి రూ.10వేలు క్యాష్‌ప్రైజ్ ఇచ్చారు. పాఠశాలలో థర్డ్ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులు మద్ది హనీప్రియ, జొన్నలగడ్డ మధులేఖకు సయ్యద్ బాషా రూ.6వేలు క్యాష్ ప్రైజ్ అందించారు. సయ్యద్ సంధానిభాషా మాట్లాడుతూ నేను పిల్లల అభివృద్ధికి తనవంతు సహకారం చేస్తానని గతంలో ఈ పాఠశాల విద్యార్థి ఎస్.కె.అర్షియా పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించినందుకు రూ.20వేలు క్యాష్ అవార్డు ఇచ్చారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నాగభూషణం పిల్లలకు గత రెండు సంవత్సరాల నుంచి 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు వారి భార్య సత్యవతి రూ.10వేలు క్యాష్ అవార్డు అందించి, పిల్లలలో కాంపిటీషన్ స్పిరిట్ డెవలప్ చేయడానికి, తన వంతు సహకారం అందజేస్తానని, తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, హెడ్మాస్టర్ దొరస్వామి రెడ్డి, కరస్పాండెంట్ రమణ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నారంపేట ప్రాథమిక పాఠశాలలో గత 8ఏళ్లుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బదిలీపై చెర్లోపడమటి పాఠశాలకు వెళ్లిన సిహెచ్ నరేంద్రరెడ్డిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సోమవారం సాయంత్రం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంచర్ల శ్రీకాంత్ నాయుడు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర రెడ్డి గత 8 సంవత్సరాలుగా క్రమశిక్షణతో కర్తవ్య నిర్వహణ చేశారని విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించారని నాడు - నేడు ద్వారా పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారని ఆ గ్రామంలో పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం తమ గ్రామానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, వెంకటేశ్వర్ రెడ్డి, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి, శేషగిరిరెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, అంగన్‌వాడీ వర్కర్ లక్ష్మీప్రసన్న, గ్రామస్తులు పెంచలరెడ్డి, మల్లి శ్రీనివాసులు, సుధీర్, రామయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం మున్సిపల్ పరిధిలోని 15, 9వ వార్డులో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. 139వ బూత్ 154వ వార్డు, 144వ బూత్ 9వ వార్డులో ఏడాది పాలనలో విజయాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, 9వ వార్డు కౌన్సిలర్ చిన్నపరెడ్డి, ఆత్మకూరు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సాగర్, యువ నాయకులు తోట సందీప్, ఆత్మకూరు పట్టణ మహిళా నాయకురాలు సుమతి, ఎస్‌టిసెల్ ఉపాధ్యక్షురాలు సామ్రాజ్యం, తోట అనిల్‌కుమార్, హరి, మోజెస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : దుత్తలూరు మండలం భైరవరం గ్రామ పంచాయతీలోని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఇంటికి తొలిడుగు కార్యక్రమం గురుంచి వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో మండల మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నపురెడ్డి వెంగళ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి, లెక్కల వెంకటరెడ్డి, లక్కీరెడ్డి వెంకటకృష్ణ రెడ్డి, మాలకొండారెడ్డి, చింతగుపల కృష్ణచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కావలి : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ నెంబర్ 3లోఉన్న వార్డు నెంబర్ 33. బూత్ నెంబర్లు 65 66లో క్లస్టర్ ఇంచార్జ గుంటుపల్లి రాజకుమార్ చౌదరి కో ఇంచార్జ్ తిరువీధి ప్రసాద్, వార్డు ఇంచార్జ జ్వాలా సుబ్రమణ్యం, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అమర యాదగిరి సుబ్బరాయుడు గుప్తా, బూత్ కన్వీనర్లు పట్నం శివ కంచర్ల కళ్యాణ చక్రవర్తి, గట్టం శ్రీను, భవనాసి వెంకటేశ్వర్లు పానుగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల పైన వస్తున్న పథకాలు అడిగి తెలుసుకుని వివరించారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పనితీరుపైన సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

9న జరిగే సమ్మె జయప్రదానికి పిలుపు

ఇందుకూరుపేటలో

కావలిలో..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం జూలై 9 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ కోరారు. సోమవారం మండలంలోని సిపిఎం కార్యాలయంలో ఆయన 9వ తేదీ దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెకు రైతు కార్మిక సంఘాలు హాజరై జయప్రదం చేయాలంటూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు అనే నినాదంతో ఏర్పడిన విశాఖ ఉక్కుని పరిశ్రమను కేంద్రం ప్రయివేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నోరు మెదపడం లేదన్నారు. జిల్లాలోని కరేడు గ్రామంలో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్‌ను ప్రజలు వ్యతిరేకిస్తున్న వారి మాటలు పట్టించుకోకుండా ప్రభుత్వం ముందుకు పోతూ ఉందని దానికి సంబంధించిన కార్యకలాపాలను కలెక్టర్ ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. దాన్ని సిపిఎం, సిఐటియు ఖండిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు, సిపిఎం రైతు సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి, వెన్ను వేణు, ఆటో యూనియన్ అధ్యక్షులు మనోహర్, గౌరవ అధ్యక్షులు ఎస్ కె చాన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కార్మికుల, రైతుల సమస్యల పరి ష్కారం కోసం 9వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, అసంఘటితరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కావలి రూరల్, బోగోలు, జలదంకి మండలాలలో సమ్మె చేసి, ప్రదర్శన జరపాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో వ్యకాసం మండల అధ్యక్షులు పి.సీతారామయ్య, కే.వి.పి.ఎస్. జిల్లా కమిటీ సభ్యులు కే.జాన్, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున కోరారు. సమ్మె జయప్రదం కోసం సోమవారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, పోస్ట్ ఆఫీస్, పలు బ్యాంకులలో సిబ్బందిని కలిసి సమ్మెలో పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. తేదీన బుచ్చిరెడ్డిపాళెం తహశీల్దార్ కార్యాలయం వద్ద నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన జరుగుతుందని, ఈ ప్రదర్శనలో కార్మికులు, ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, పుత్తేటి మల్లికార్జున, గరికపాటి సురేష్, సిఐటియు మండల అధ్యక్షులు మునీర్ అహ్మద్, సిపిఎం నాయకులు షేక్ ఖాదర్ బాషా, పడవల సుబ్రహ్మణ్యం, ఆవాజ్ నాయకులు షేక్ జానీబాషా, తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ తెచ్చిందని దానిని వెంటనే రద్దు చేయాలని మండల సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు సిపిఎం కార్యాలయంలో సోమవారం సిఐటియు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను విజయవంతం చేయాలని కప్పరాల తిప్ప సెంటర్ నుండి ఎంపిడిఒ కార్యాలయం వరకు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, సిఐటియు నాయకులు డి.ప్రసాద్, ఎస్.కె. అహ్మద్ బాషా, కార్తీక్, మహమ్మద్ కాజల్, సిపిఎం విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్.రామయ్య, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె.అన్వర్ బాషా, భ.ని.క. సంఘం అధ్యక్షులు సీనయ్య, భ.ని.క. శాఖ కార్యదర్శి బాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మండల, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు ఓబులేసు నానాజీ తెలియజేశారు. వారు సోమవారం ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాలు ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యానికి అనుకూలంగా మార్పులు చేసే చర్యలను విరమించాలని, సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దూర్మార్గమన్నారు. అలాగే గ్రామ రెవెన్యూ సహాయకులను రాత్రి సమయంలో డ్యూటీలు వేయరాదనీ, వేతనాలు పెంచాలని, పదవీ విరమణ పొందిన వారి స్థానంలో పనిచేస్తున్న వారిని గ్రామ రెవెన్యూ సహాయకులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో నల్లిపోగు శ్రీను, ఎన్ రమణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు జూలై10వ తేదీ ఉదయం 10 గంటలకు ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్, బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ మరియు జనరల్ అవేర్నెస్ అంశాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రవికుమార్ ప్రకటనలో తెలియజేశారు. ఈ తరగతులు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయని తెలియజేశారు. పాతిక సంవత్సరాల అనుభవం గల పిహెచ్‌డి, నెట్ క్వాలిఫైడ్ అధ్యాపకులు విద్యార్థులకు ఈ పై అంశాలలో శిక్షణ ఇస్తారని తెలిపారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ దుస్తులను ఉలవపాడులో కోటిరెడ్డి కుంటలో నివాసం ఉండే వృద్ధులకు, పిల్లలకు అందజేశారు. తాము సైతం అంటూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ సంస్థ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రెజరర్ హఫీజ్, అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్, అన్వర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు.అదే బాటలో దప్పళంపాడు గ్రామానికి చెందిన మాచవరం గోవిందయ్యకి యాక్సిడెంట్ జరిగి అనారోగ్యం కారణంగా ఒక కాలు తీసేయాల్సి వచ్చింది. వైద్య ఖర్చుల కోసం చాలా డబ్బులు వెచ్చించారు. ఒక స్వచ్ఛంద సంస్థ రూ.10వేలు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. సొసైటీ సభ్యులు పి.గౌతం శివతేజ, స్రవంతి, పి.సుమంత్, యూసఫ్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జయంతిని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : స్థానిక వైసీపీ కార్యాలయం లో మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు జరగనున్న కీర్తిశేషులు ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మండల వైసీపీ అధ్యక్షులు అనుమల లక్ష్మీనరసింహం సోమవారం తెలియజేశారు. అన్ని గ్రామాల నుండి వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలిరావాలన్నారు.

నిస్వార్థసేవకులు రక్తదాతలు

మాట్లాడుతున్న కావలి ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

నిస్వార్థంగా సేవలందించే వారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాలు -2025 ముగింపు కార్యక్రమం ఆదివారం రాత్రి పట్టణంలోని వాయనందన ప్రెస్‌వీధిలోని శ్రీనివాసం కల్యాణ వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం రక్తదాన శిబిరాలు నిర్వహించిన సంస్థలు, రక్తదాన ప్రేరేపకులకు పురస్కారాలు, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నిబద్ధత నిజాయితీ, నిస్వార్థతలతో పని చేసే వారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని, కావలి పట్టణంలో రెడ్‌క్రాస్, ఐఎంఎ, రోటరీక్లబ్, టీంసేవియర్స్, సంయుక్త, అభయం, జనవిజ్ఞాన వేదిక సంస్థలు తాము ప్రభుత్వపరంగా చేసే సంక్షేమ కార్యక్రమాలకు సమాంతరంగా సేవలు అందిస్తున్నాయని అభినందించారు. కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న రెడ్‌క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్రరాజు మాట్లాడారు. కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధికంగా రక్తసేకరణ శిబిరాలు నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ), అభయం, టీం సేవియర్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండోసోల్ సోలార్, వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తదితరుల సంస్థల ప్రతినిధులు, యన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన గుత్తికొండ కిషోర్ బాబు, ఆవుల రామకృష్ణ, యం వి సిద్దు, ఆలా శ్రీనాథ్ తదితర 60మంది రక్తదాన ప్రేరేపకులకు, వ్యక్తిగతంగా అధికసార్లు రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆర్‌టిసి రవికుమార్ తదితరులను జ్ఞాపిక, శాలువాతో ఎంఎల్ఎ కృష్ణారెడ్డి చేతుల మీదుగా సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ 3160 జిల్లాకార్యదర్శిడాక్టర్.కే. మాధవ రెడ్డి, ఐయంఏ కార్యదర్శి డాక్టర్ వి గోపి, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు మద్దుల నరసింహారావు, గొట్టిపాటి మనోరమ, ఇలింద్ర శ్రీవాణి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, యన్ ప్రణీత్, డాక్టర్ పి శ్రీధర్, బెజవాడ ప్రసన్నకుమార్, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, జి మురళీకృష్ణ, గాయకులు యస్.రామచంద్రరావు, యస్.రమణయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎం రామకృష్ణ మృతి

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డిపాళెం ఎయిడెడ్ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు కరేటి రామకృష్ణ (63) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలిసిన సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలం రమేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రామకృష్ణ సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు సంఘాల నాయకులు ఆయన కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు.

ఆర్ఎస్ఆర్ పాఠశాలను అభివృద్ధి చేస్తా..

ఎంపి వేమిరెడ్డిని అభినందిస్తున్న మంత్రి లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పి4లో భాగంగా నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేపడతామని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా విఆర్ పాఠశాల ప్రాంగణంలో శంకుస్థాపన చేశారు. పాఠశాలను దత్తత తీసుకున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని లోకేష్ ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 విధానంలో స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ పాఠశాలను దత్తత తీసుకున్నానని, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తప్పకుండా అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తామన్నారు. మెరుగైన వసతులు కల్పిస్తామని ఎంపి ప్రకటించారు. విఆర్ పాఠశాల 2019-24 మధ్య పాఠశాలను నాశనం చేశారన్నారు. మంత్రి నారాయణ చొరవతో పాఠశాల అద్భుతంగా తయారైందన్నారు. ఈ రోజు 1050 మందికి విఆర్ పాఠశాలలో ఉచిత లభిస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. తీర్చిదిద్దుతున్నారన్నారు. లెర్నింగ్ ఎక్సెలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) కింద రాష్ట్రంలో వినూత్న, డిజిటల్ విద్యను తీసుకువస్తున్నారన్నారు. పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందిస్తున్నారన్ని వివరించారు. పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి.. జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లల చదువుతలపై వారి తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు.

'తల్లికి వందనం' ఎక్కడ సారూ..?

ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లులు

ప్రజాశక్తి-ఉదయగిరి

అయ్యా.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తల్లులకు రావాల్సిన తల్లికి దీవెన నగదు ఎక్కడ తమకు రావాల్సిన నగదును ఈ ఏడాదిలో అందజేస్తారా.. అయ్యా అంటూ తల్లికి దీవెన అందని తల్లుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులకు దూరం కాకూడదని తల్లిదండ్రులకు చదువు భారం కాకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టి అందజేస్తున్న తల్లికి దీవెన తమ పిల్లలకు అందక కుటుంబాలకు మాత్రం శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి ఏడాది అధికారంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ప్రతి గడపలు అందంగా తల్లులు పిల్లలకు నగదు అందాయని చెప్పుకుంటున్నారని తమకు మాత్రం నగదు అందక తీవ్ర మనస్థాపానికి గురయ్యామన్నారు. తమ కుటుంబంలో పెన్షనర్ ఉన్నారనే కారణంతో తమ పిల్లలకు రావాల్సిన నగదు దూరమయ్యాయని తమకు పెళ్లిళ్లు అయ్యి ఆ కుటుంబాలు గత 12, 26 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పుడు పెన్షనర్లు ఉద్యోగులు యాడ్ అయ్యి ఉన్నారనే నెపంతో రాత కలిగిన తమకు రావాల్సిందే తల్లికి దీవెన శాపంగా మారాయన్నారు. సంబంధిత విద్యాశాఖ మండల శాఖ సచివాలయ సిబ్బంది యాడ్ అయిన వారిని తొలగించే ఆప్షన్ లేదని, తాము ఏం చేయలేమని చేతులెత్తేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యా ఇప్పటికైనా జిల్లా అధికార్లు జిల్లాకు వచ్చిన విద్యాశాఖ మంత్రి తక్షణ చర్యలో భాగంగా తమ కుటుంబాల్లో ఆనందాలు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తల్లికి దీవెన వందనం అందేందుకు రేషన్ కార్డులు యాడ్ అయినా పెన్షనర్ ఉద్యోగులను ఫోర్ వీలర్ తొలగించే ఆప్షన్ ఇచ్చి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి

కావలి ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ అధికారికి మున్సిపల్ వర్కర్స్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఆదినారాయణ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 9న జరిగే దేశ సార్వత్రిక సమ్మెను కర్షక కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమనికి మున్సిపల్ వర్క్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లి అంకయ్య, ఎఐటియుసి నియోజక వర్గ కార్యదర్శి రవి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

హద్దులు చూపించాలని వినతి

ప్రజాశక్తి-సంగం

మండలంలోని తలుపురుపాడు గ్రామంలో తమకు కేటాయించిన భూములకు హద్దులు చూపించాలంటూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు కార్యాలయం ముందు నిరసన చేపట్టి తహశీల్దార్ సోమ్లా నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సోమ్లా నాయక్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అర్జీదారులు పలు రకాల సమస్యలపై తహశీల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించారు. కొంతమంది భూకబ్జాదారులు తమను భూముల్లోకి దిగకుండా దౌర్జన్యం చేస్తున్నారని తెలియజేశారు. తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

చిన్నారులకు ఎంఎల్ఎ అభినందనలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యంలో రక్తదాతల వారోత్సవాలలో భాగంగా పలు రకాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సంయుక్త నృత్య కళా నిలయం చిన్నారులు "రక్తదానం ప్రాముఖ్యత" పై చేసిన స్కిట్ మొదటి బహుమతిని పొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఎల్ఏ కృష్ణారెడ్డి, ఆర్‌డిఒ వంశీకృష్ణ, రెడ్‌క్రాస్ జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు, డాక్టర్ బెజవాడ రవి కుమార్ తదితరుల సమక్షంలో సంయుక్త నృత్య కళా నిలయం చిన్నారులు మరోసారి రక్త దానం ప్రాముఖ్యతపై లఘు నాటికను ప్రదర్శించారు. ప్రదర్శన అనంతరం చిన్నారులు ఇందుప్రియ, దీక్షిత, ప్రీతి, దుర్గా పావని, యక్షిత, శివనాగేశ్వరి, కామాక్షి, భవిష్య, అర్షియ, శివ తనుశ్రీ, పూజిత, దాక్షాయణి, వైష్ణవి, అనితలు ప్రదర్శించిన తీరును ఎంఎల్ఏ క్రిష్ణారెడ్డి అభినందించారు. చిన్నారులను ఇంత చక్కగా తీర్చిదిద్దుతున్న సంయుక్త నృత్య కళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖితను ప్రత్యేకంగా అభినందించి వారి చేతుల మీదుగా మొదటి బహుమతిని అందజేశారు.

ప్రజలపై విద్యుత్తు భారాలు మోపొద్దు..

ప్రజాశక్తి-నెల్లూరు : స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై విద్యుత్తు అధనపు భారాలు మోపద్దు అని పేర్కొంటూ 23వ డివిజన్లో సుందరయ్య నగర్ పడారుపల్లి సిపిఎం శాఖల ఆధ్వర్యంలో స్టిక్కర్లు అంటించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఒంగోలు సుధీర్, సిపిఎం సీనియర్ నాయకులు వీర్ల శ్రీనివాసులు, పార్టీ సభ్యులు మురళీమోహన్, వెంకట సుబ్బయ్య, గౌను చైతన్య, సుధాకర్, తిట్టి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉదయగిరి : ఎం.ఆర్.పి.ఎస్. 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ మండల పరిధిలోని పలు పంచాయతీలో వాడవాడల రెపరెపలాడాయి. ఈ సందర్భంగా గన్నేపల్లి పంచాయతీ ఉదయగిరి మాదిగ పాలెం, బస్టాండ్ సెంటర్‌లో ఎం.ఆర్.పి.ఎస్ జండాలు ఎగురవేసి కేకులు కట్ చేసి స్వీట్లు పంచి పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక షేక్ దస్తగిరి అహ్మద్, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, గన్నేపల్లి సర్పంచ్ వెంకటస్వామి, ఎంఆర్‌పిఎస్ నాయకులు బెజవాడ బాలగురవయ్య మాదిగ, గడ్డం రాజా మాదిగ, నల్లపోగు హజరత్ మాదిగ, గొల్లపల్లి వెంకటేష్ మాదిగ, మరియదాసు మాదిగ, శ్రీనివాస్ మాదిగ, రూబేను గడ్డం నాయుడు మాదిగ, గ్రామ మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట గ్రామపంచాయతీ పరిధిలోని గండువారిపల్లి ఎస్సీ కాలనీలో ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి మండల ఇన్‌ఛార్జ్ దొడ్డ రవి మాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రవి మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ మహాజననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో గ్రామగ్రామాన పల్లెపల్లెలు.. వాడవాడలా.. ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ టి లక్ష్మయ్య మాదిగ, ఎఎస్‌పేట నాయకులు ఆనంద్, నాగార్జున, జి.బాబు, హజరత్ అయ్యా, గంగపట్ల దొరస్వామి, గరికపాటి చిన్నయ్య, గరికపాటి మాలకొండయ్య, మంద నాగయ్య, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : ఎంఎస్‌పి మండల ఇన్‌ఛార్జి గోచిపాత ల ఆనంద్‌రావు మాదిగ, మల్లెల తిరుమలేష్ మాదిగ, గంగపట్ల వెంగళరావు మాదిగ ఆధ్వర్యంలో స్థానిక బంగ్లా సెంటర్, అశోక్ నగర్, శంఖవరం, బుక్కాపురం, మాధవ్ నగర్, నందిగుంట, అరుంధతీయవాడ, నేరేడుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామాలలో జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జ్ మందా వెంకటేశ్వర రావు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగలు ఎంఆర్‌పిఎస్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మంద సుజాత మాదిగ, బుదాల ప్రేమదాస్ మాదిగ, గంగపట్ల రవి మాదిగ, గంగపట్ల శ్రీను మాదిగ, మొలబంటి సుధాకర్ మాదిగ, ఎం.మాల్యాద్రి చెంచల రాకేష్ మాదిగ, కొమ్ము పెంచలరావు మాదిగ, దండు మస్తాన్ మాదిగ, బక్కా పేతురు మాదిగ, జి.మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మహాజననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కలిగిరిలో ఘనంగా ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో కలిగిరి మండల ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్, ఎంఇఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంటలో ఎంఆర్‌పిఎస్ టౌన్ అధ్యక్షుడు మర్లపాటి బాబు మాదిగ ఆధ్వర్యంలో సోమవారం ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ హాజరై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాడిపత్రి ఇజ్రాయిల్, మర్లపాటి రాజయ్య, పులివెందుల గోవిందరాజులు, రవి, శంకర్, బి ఫిలిప్, బి జీవన్, జి దిలీప్, పి సుబ్బరాయుడు, వై పిలోమన్ రాజ్, జి శ్యాం సుందర్, మర్లపాటి పాపారావు, పి సుమంత్, జాషువా జగనాథ్, ఏ అద్భుత రాజ్, జి విజయ్, వై నాగేంద్రబాబు, గోసాల శ్యామ్, జి సంజయ్, పి వినోద్, ప్రశాంతు, బి విజయ్, కిరణ్, కే బన్నీ, జి నితిన్, పి వంశీ, పి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని మండల ఇన్‌ఛార్జి రవి మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు బొద్దుకూరు మహేష్ మాదిగ పాల్గొని దేవరాయపల్లిలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోఇన్‌ఛార్జ్ పోలూరు శ్రీను మాదిగ, దండు రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, NELLORE. (ESTATES ABOLITION APPELLATE TRIBUNAL, NELLORE.)
S.R.NO. 1, 12, 13, 15, 15(1) / 67
C.M.A.No. 11 /2023
1. Aduru Kameswaramma, and 12 others - Appellants
Vs
1. Aduru Bujjaiah and 13 others - Respondents

Notice to 8th Respondent
Vedicherla Sugunamma, D/o **V. Venkamma,** residents of Jogipalli village, Sydapuram Mandal, SPSR Nellore District.

పై నెంబరున అప్పిలెంట్స్ **తే24-02-2023దిన** జాయింట్ కలెక్టర్ కమ్ శెటిల్‌మెంట్ ఆఫీసర్, **SPSR** నెల్లూరు జిల్లా వారు **S.R.NO. 1, 12, 13, 15, 15(1) / 67** కేసులో ఇచ్చిన ఆర్డర్స్‌మీద పై తెలిపిన కోర్టులో **C.M.A.No. 11/2023** ను దాఖలు చేసియున్నారు. సదరు **C.M.A.**లో మీకు నోటీసు నిమిత్తం **తే11-07-2025ది**కి వాయిదా వేసియు న్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వడ్డే శ్రీనివాస రావు, బి.ఎస్సి., బి.ఎల్.,
అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : గూడూరు
I.A.No.71/2022
O.S.No.351/2021
అబ్బూరి వేణుగోపాల రావు - పిటిషనరు / వాది
Vs
1. మేరిగ నందకుమార్ (Died) LRs
2. మేరిగ నారాయణ ప్రియ
మరియు ఇతరులు - రెస్పాండెంట్లు

Notice
To,
R2. **మేరిగ నారాయణ ప్రియ,** W/o Late నంద **కుమార్,** రాపూర్ (v) పోస్ట్ (m), నెల్లూరు జిల్లా.
R3. **మేరిగ ప్రియాంక,** D/o Late **నంద కుమార్,** నరసింగరావుపేట, ఆదాయపు పన్ను శాఖ కార్యాలయం ఎదురుగా, గూడూరు పట్టణం మరియు మండలం, తిరుపతి జిల్లా.
R4. **మేరిగ మౌనిక,** D/o Late **నంద కుమార్,** నరసింగరావుపేట, ఆదాయపు పన్ను శాఖ కార్యాలయం ఎదురుగా, గూడూరు పట్టణం మరియు మండలం, తిరుపతి జిల్లా.
R5. **మేరిగ తేజస్,** D/o Late **నంద కుమార్,** నరసింగరావుపేట, ఆదాయపు పన్ను శాఖ కార్యాలయం ఎదురుగా, గూడూరు పట్టణం మరియు మండలం, తిరుపతి జిల్లా.

పై నెంబరు పిటిషనులో 1వ రెస్పాండెంట్ అయిన మేరిగ నందకుమార్ చనిపోయినందున రెస్పాండెంట్స్ 2 To 5 అయిన మిమ్ములను వారసురాలిగా చేర్చమని పిటిషనరు పిటిషను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషను మీ నోటీసు నిమిత్తం **తే30-07-2025ది** న వాయిదా వేసియున్నారు. కావున మీరుగానీ మీ తరపు న్యాయవాది గానీ ఆక్షేపణలు ఉన్నయెడల పై తేదీన **ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు నందు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల పై కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయదురని తెలుపుచున్నాము.

ఇట్లు
ఎన్.వెంగళరెడ్డి,
అడ్వకేట్, గూడూరు. సెల్: **98496 09176**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE, PRAKASAM DISTRICT
ARC No. 124 / 2024
M/s. Shriram Chits (India) Pvt Ltd., Ongole-I. - DISPUTANT
VERSUS
Aati Swapna & Others - OPPONENTS
Opp-1. Aati Swapna, W/o **Aati Malli,** Prop : Venkateswara UPVC Works, R/o: D.No.27-10-40, Palle Palem, 4 th Bit Centre, NTR Nagar, Nellore- 524002.
Opp-2. Aati Malli, S/o Jaggaiah, Prop : Venkateswara UPVC Works, R/o: D.No.27-10-40, Palle Palem, 4 th Bit Centre, NTR Nagar, Nellore- 524002.
Opp-3. Aati Jaggaiah, S/o **Tannaiah,** Prop : Venkateswara UPVC Works, R/o: D.No.27-10- 40, Palle Palem, 4 th Bit Centre, NTR Nagar, Nellore- 524002.
Opp-4. Mallineni Srihari, S/o **Venkaiah,** Prop : Navtej Mobiles & Xerox & Travels R/o D.No.27-3-101, 6 th Cross Road, Saraswathi Nagar, NTR Nagar, Nellore- 524002.
Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.18,56,971/- (Rupees Eighteen Lakhs Fifty Six thousand Nine hundred and Seventy one only)** against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **29 th Day of July 2025** at O/o Dist-Registrar, Ongole, **10:30 A.M.** in the forenoon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.
THE DEPUTY REGISTRAR OF CHITS ONGOLE, PRAKASAM DIST.